# పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది

## 1

అమ్మా! పిన్నివచ్చింది అని చప్పట్లుకొట్టి గంతులేశాడు అక్కకొడుకు అప్పా అప్పాకి అప్పాశాస్త్రి అని తాతపేరు పెట్టారు ఆయన ఘనాపాటి ఆస్తి చక్కగా కాపాడాడు విద్యనేర్వటానికి వచ్చిన శిష్యులను కన్నకొడుకుల్లా చూసినట్టుచూశాడు విద్య గరపటమేగాక తిండి గూడా పెట్టాడు.

పెద్ద ఆస్తి మేడ నాలుగావులున్నాయి.

అప్పా పుట్టినప్పుడే గుమ్మడి పండులాగా పుట్టాడు పండు నాన్న పుట్టాడు అన్నది మంత్రసాని నల్లనిజుట్టు వుంగరాలు తిరిగి మొహంమీద పడుతున్నది బొడ్డుకోసి, నీళ్ళుపోసి పొత్తి ళల్లో వుంచింది అప్పాని కొత్తజల్లెడలో, వెదురుజల్లెడ వడ్లుజల్లి స్తారు దానితో, పాతచీరలు యిస్త్రీవి, పల్చగా ధాన్యపోసి వాటిమీద మెత్తగాపరిచితే అపొత్తిళ్ల మీదుంచింది విశాల దగ్గ రగా వెళ్ళి చూసింది, తీర్చినట్టున్న కనుబొమ్మలు, యెర్రని చిన్నమూతీ తొనలలాగా వున్న బుగ్గలు, మొగ్గలలాగా వున్న గుప్పెళ్లు.

విస్సీ! యిట్రా! పురిటిగదిలో కెళ్ళావే తాకవోకు, పండు పాపాయిని తాకావుగూడానా ఆగుడ్డలు విడిచి దొడ్లోపడేసి తడుపు, నీకు వుతికిన విస్తాస్నానమయాక యెత్తుకుందువుగాని పసిగుడ్డు మెడనిలపలేడు కిందబడేస్తావు అన్నది తల్లిసుభద్రమ్మ మంత్రసాని గౌరమ్మ నవ్వి పొత్తిళ్ళతో సహా అప్పాని యెత్తి చూపించి, తల్లి వసుంధరపక్క నుంచింది అప్పాని,

యెప్పుడు స్నానమౌతుందా అని యెదురు చూసింది విశాల మూడోరోజునే, గడపలో నిలబడిచూస్తేనే, పెద్దకళ్లువిప్పి చూస్తూన్నాడు రాత్రి దీపం ప్రమిద యెత్తైన పీటమీదవుంచి వస్తుంటే నల్లని నీలాలంటికళ్లు దీపం వెల్తురుపడి మెరిశాయి.

పదకొండో రోజు బారసాల చేయించింది తల్లి సుభద్రమ్మ విశాల యిరుగుపొరుగు వారిని, నామకరణ మహోత్సవ, మని పేరంటం పిలిచివచ్చింది ఇల్లుకలకలలాడింది సందడి సంబరం అప్పాని ముత్తైళ్ళతో సహా భద్రంగా యెత్తుకున్నది విశాల మొలతాడుకి తాయెత్తూ చేతులకి పలకలమురుగులు, వేలికి కక్కులుంగరం యెర్రరాతి ఉంగరం మరోవేలికి మెరిశాయి కాళ్లూ చేతులూ బుగ్గలూ ముద్దులాడింది విశాల.

ఇరవై ఒకటోనాడు అక్కవసుంధర చేత, నూతులో చేద వేయించారు నూతిపోతరాజును పూజించి, బావిగట్టుకి పసుపూ కుంకం పెట్టి నాలుగు వేపులా తాంబూలం పండూ వుంచి ప్రదక్షిణం చేసింది అక్క.

అప్పాని పయ్యాలలో వుంచి పాటలు పాడారు పేరంటాళ్లు చాలా ప్రెజెంట్సు వచ్చాయి అప్పాకి యెత్తుకుంటామన్న వారికి. ముత్తైళ్ళతో సహా అప్పాని చేతుల్లోవుంచారు. కాళ్ళకు సన్నని వెండికడియాలూ. మొలకి మామిడిపిందెల పట్టుతాడూ కాళ్లూ చేతులూ ఆడిస్తూ బోసినవ్వుతో అప్పా ఆనందమిచ్చాడు.

గుమ్మిడివండులాగా వున్నాడన్నారు ముత్తైదువలు అక్షింతలు మొహానపడకుండా తలవేపు వేశారు,

అప్పాయ మూడో నెలరాగానే బోర్ల పడాలని, వత్తిగిల్లి మళ్లా వెల్లికిలా పడతాడు గుక్కపట్టియాడవడు. చొంగకారుతున్నదని చొంగచక్కిలాలని చేసిపంచారు మేనమామకి బట్టలు పెట్టారు.

ఊఁ ఊఁ అన్నాడని పంచదారవుగ్గుగిన్నెలు పంచారు. బోర్లపడి తలపైకెత్తి చూస్తూ నవ్వుతాడు అప్పా నవ్వుతుంటే వుగ్గెట్లా పెడుతుంది అక్క? కాళ్లమీదుంచుకుని బుగ్గమీద చిటిక లేస్తుంది యేడిచి వుగ్గుమింగేస్తాడు జుబుకుజుబుకూ పాలు తాగుతాడు.

అయిదో నెల వచ్చింది ఒంటిచేతిమీద లేచి కూచోవాలని చూశాడు విశాలయెత్తుకుంటుంది నవ్వుతాడు పైకెత్తితే నోరు ఆనించినవ్వుతాడు, చేతితో ముక్కుపట్టుకోబోతాడు,

అత్తత్త తాత అన్నడని పలుకుతునా పంచదారచిలకలు పంచారు విశాలేపంచి వచ్చింది.

తొమ్మిదోనెలలోనే పాకుతూ వచ్చి పిన్నితోకలేబడి పళ్లెంలోవి చేతితో తీసి, నోట్లోపెట్టుకున్నాడు మలక్కాడ నోటి కానించుకుని చప్పరిస్తాడు కిందవరసలో రెండుపళ్లు దానిమ్మ గిరిజల్లాగా వచ్చాయి. పిన్ని యెత్తుకుంటుంది.

అప్పా! అప్పుడే తినరాదు పదోనెలరానీ నేనే తినిపిస్తా గోరు ముద్దలు నీచేత పిన్ని అంటుంది అక్క! అన్నప్రాశన చేయాలేమో! అని నవ్వుతుంది పదోనెలలో అన్నప్రాశన చేశారు పాయసం వండి వెండిగిన్నెలోవుంచి, దేవుడినిపూజించి నైవేద్యం పెట్టాక, మేనమామ అప్పాని ఒళ్లోకూచోబెట్టుకుని బంగారువుంగరం పాయసంలో ముంచి అప్పా నోటికిరాచాడు.

మేనమామకి కొత్తబట్టలు పెట్టారు అప్పాకి కొత్తచొక్కా మెళ్లో సన్నని గొలుసుకి పులిగోరువతకం బొర్లపడుకోబెట్టి, యెదురుగా పీటమీద, వెండిగిన్నె, బంగారుగొలుసు పుస్తకం, పెన్నూ బొమ్మా వుంచి, తెచ్చుకో అన్నాడు మేనమామ పారాడుతూ పోయి అన్నీ కలిపితీసుకుని కూచుని నవ్వాడు అప్పా,

యాడాది వచ్చింది పుట్టినరోజు పండగాజేశారు, నడక బాగావచ్చింది గునగునా పరుగెత్తుతాడు, లేగదూడతో ఆడతాడు పావురాలని పట్టుకోబోతాడు.

తల్లి వసుంధర, పొద్దున్నే ఆవువెనక్కాళ్లకి బంధంవేసి ఆవుపాలుతీసి గుమ్మపాలు వెండిగ్లాసులో పోసి అప్పాకిస్తుంది అప్పానవ్వుతూ తాగుతాడు ఆవు తన దూడను నాకినట్లే అప్పానీ నాకుతుంది,

2

అక్కను, అప్పాను చూడాలని వాళ్ళవూరు వెళ్ళింది విశాల కొల్లూరు వరకురైలులో వెళ్ళి, పడవెక్కి అక్కవున్న వూరు వెళ్ళింది పడవకు తాడుకట్టి లాగుతారు పల్లెకారులు అప్పా కోసం రబ్బరుబొమ్మలు కుందేలూ, గుర్రం, పిల్లీ కుక్క ఆవు దూడా తీసికెళ్ళింది.

అప్పా అవన్నీ చూసి సంతోషించాడు రంగురంగుల బొమ్మలు వత్తితే కీచుకీచుమంటాయి కోడి నిజం కోడిలాగా వున్నది కోడిపిల్లలకు కీయిస్తే పరుగెత్తాయి,

పిన్ని చంకకెక్కి మెడచుట్టూ చేతులేశాడు అప్పా అప్పాకి రెండేళ్లు నిండి మూడోయెడు మొదలైంది ఆ సాయం

త్రం అప్పా ఆలస్యంగా వచ్చాటింకి పిన్ని యెదురుగా వచ్చింది.

అప్పా! ఇంత సేపెక్కడున్నా? అనియెత్తుకున్నది అప్పాకి మాటలన్నీ వచ్చి, తిరుగుళ్ళు మరుగుళ్ళు గూడా వచ్చినై జుట్టుబాగా పొడుగైంది తల్లివసుంధర అప్పాకి హెయిరాయిలు రాచితలదువ్వి సూటిపావడదీసి జడేసింది జడచివరనల్లని పూలు కట్టింది.

ఆప్పా వెనకే చిన్నకుక్కపిల్ల తోకాడిస్తూవచ్చింది చేతుల్లో రెండు తెల్లని పిల్లికూనలూ ఇద్దరు చిన్న పిల్లలు దూరంగా నిలబడి చూస్తున్నారు. ఆప్పాయీడువాళ్ళే వంటి మీంచొక్కాల్లేవు, మాసిన చిన్నచడ్డీలున్నాయి అంతే గుండు కొట్టించారు.

అప్పా పిన్ని చంకదిగాడు,

అమ్మా! కాఫీపొడిమగో తీసుకో ఇదుగోమిరియాల పొట్లం కోమటి రామయ్య పెదనాన్న నాకు బిళ్ళయిచ్చాడు ఇంద తల్లి వసుంధర అందుకున్నది జేబులోంచి చిల్లరతీసియిచ్చాడు పిన్ని చెయ్యివట్టుకుని చెప్పాడు.

అన్నాయి మట్టిలోకూలబడి యేడుస్తుంటే. యింటి దగ్గర దింపివచ్చాపిన్నీ ధోవమరిచిపోయి నాడుట కాలులో ముల్లు విరిగిందని యేడుస్తున్నాడు నేనే కాలుచూవమని ముల్లుతీసేశా నడిచాడు రాయితీకింద పడ్డాడు మోకాలుకి రక్తంవస్తే చూసి యేడిచాడు మెత్తని మట్టి పోస్తే ఆగిపోయింది అన్నాయి నవ్వాడు అని మొహం చూస్తూ చెప్పాడు,

అన్నాయి అ టే వసుంధర పెద్దతోడికోడలు పెద్దమామ గారి కోడలు జగదీశ్వరి కొడుకు ఆకోయిండు బళ్ళోవేశారు వెళుతున్నాడు,

పిన్ని ముద్దులు పెట్టింది పళ్ళేలలోపాలు పొయ్యమని తల్లి నడిగాడు పోసింది పిల్లికూనల్ని రెంటినీ ఆవళ్ళేల ముందుంచాడు కుక్కపిల్లముందు అన్నం పళ్లెం తెచ్చిపుంచి పాలు పోశాడు.

నిలబడి చూస్తున్న పిల్లలకి రెండేసి అరిశలిచ్చాడు తనవి పాతవి చొక్కాలు తెచ్చి చెరోటీయిచ్చాడు తొడుక్కోండిరా. సుబ్బా! నాగా! అన్నాడు. మళ్లా పిన్ని యెత్తుకుని ముద్దులు పెట్టింది మెడచుట్టూ చేతులేశాడు వీధి వాకిలి దాటారిద్దరూ భ్రమర అనే అమ్మాయివస్తూ కనబడింది కొత్తగా కాపరానికి వచ్చింది ససుంధరకి మరోతోటి కోడలు.

అప్పా పిన్ని చంకదిగాడు.

పిన్నీ! మాపిన్ని వచ్చింది నిన్ననే రారా నువ్వెప్పుడొచ్చావు? అని చెయ్యిపట్టుకుని లాక్కొచ్చాడు.

ముగ్గురూలోపలి కొచ్చి, వరండాలోవున్న పెద్దబల్లమీద కూచున్నారు భ్రమర అన్నాది,

అప్పాగుండెలనిండా ప్రేమా, దయా. నాపెళ్లికి అక్కబావగారూ అప్పావచ్చారు, అందరిదగ్గరకీ వెళ్లాడు కొత్తలేదు పిల్లలతో ఆడాడు యెత్తుకున్నా.

నాకేమౌతావే పిన్ని వౌతావా? పిన్ని యె[illegible]టేయిట్లాగే వుంటుంది మావూరువస్తావా? అని చాలా కబుర్లు చెప్పాడు జుట్టు మోహాన వడుతున్నదని ముందుజడెసి కొండిచుట్టి పూలచెండు పెడితే అచ్చుబాలకృష్ణుడల్లే కనిపించాడు వాకిట్లోకి చెంచు వాళ్ళు పిల్లంగోలీ, దసరా బండీ నెమలి యీకలూ తెస్తే కొన్నా నెమలి పింఛం తలకి కట్టితే అచ్చు కృష్ణుడల్లేనే వున్నాడు ఇల్లంతా గంతులేస్తు, మామ్మా అమ్మమ్మా! అని పెద్దవాళ్ళను పిలుస్తు పిల్లలందరితో ఆడాడు ఒక్కళ్ళమీద చాడీ చెప్పలేదు అని చెప్తూ ముద్దుబెట్టింది.

వసుంధర లాంతరు వెలిగించి తెచ్చి తీగకు వేలాడదీసింది

లోపలికిపోదాం రా పిన్నీ మాఅమ్మ జున్ను చేపింది తిందాం మాఆవుకి బుజ్జి పెయ్యవచ్చింది. గంతులేస్తుంది దూడ అనిలోపలికి పరుగుదీశాడు తల్లి వసుంధర తోడుకోడల్ని వం కరించింది, కాళ్లూచేతులూ కడుక్కు రమ్మన్నది,

జున్ను తెచ్చి కోసి పళ్లేలలో వుంచింది తిన్నారు.

అమ్మా! బాబాయికి ఆకులోపెట్టిపొట్లంకట్టియ్యి, పిన్నీ బాబాయి రాలేదేం రమ్మన్నామని చెప్పు అని పొట్లమిచ్చాడు పిన్నికి,

3

విశాల బాగా మారువేషం వేసుకుని, అక్కయింటికి వెళ్ళింది అప్పామంచం మీదున్నాడు నాలుగేళ్లు నిండి అయిదో యేడు జరుగుతున్నది బాగా పొడుగైనాడు.

దువ్వటి కప్పివున్నా, వుదరవితానం కడుపూబాగావింగి వాయనిపైకే కనబడుతున్నది.

కబురందినప్పడే కలవరపడిపోయింది విశాల పిన్ని పిన్ని అని కలవరిస్తున్నాడనీ వీలుంటే కనిపించిపొమ్మనీ రహస్యంగా వార్త అందించారు.

బావకు హార్డిసీజ్ వచ్చి పోయాడు పదినెలలు బాధ పడ్డాడు ఓపెన్‌హార్ట్ సర్జరీ ముంబాయిలో జరిగింది స్పెషలిస్టే చేశాడు విదేశంనించి వచ్చి చేసిపోతాడఃట వాళ్ళదే హాస్పటల్. ఇంటికితెచ్చారు. మూడు నెలలలోపునే పోయాడు బావ అప్ప టికీ అప్పాకి నాలుగోయేడు మూడువంతులు గడిచింది చాలా ఖర్చు అయింది చాలా భూమి అమ్మేశారు అప్పాకి జబ్బు మొదలు కాగానే పట్నంలోనే చూపించారు అక్కడె అడ్మిట్ చేశారు అది లివరువ్యాధికాదన్నారు జబ్బేమిటో గూడా చెప్ప లేదు ఇంటికి తీసి కెళ్ళమన్నారు తెచ్చేశారు.

గదిలో మంచం మీదున్న అప్పా కళ్లువిప్పాడు అడు గుల చప్పుడుకి తలతిప్పాడు విశాల తలుపు మూసింది. యెదు రుగా వచ్చి నిలబడింది,

మందివ్వటానికి వచ్చారా? అపేము కుర్చీలోకూచోండి. అన్నాడు పెద్దకళ్లు తీర్చినట్లున్న కనుబొమ్మలు కనురెప్పల వెంట్రుకలు చిక్కనై పొడుగై వంకు వెనకవేపు తిరిగి కను బొమ్మలు తాకుతున్నాయి,

తాను తెచ్చినకారపప్పొన, సన్నగిది, బంగారు రంగులో వున్నది, నేతితో చేసింది, ఐట్లం అపాద పక్కనుంచి కుర్చీలో కూచున్నాది విశాల పొట్లంయెడంచేత్తో తీసుకున్నాడు అప్పా,

మా పిన్ని గూడా యిలాగే కారప్పూస కొనితినిపించేది వుంటారా యిప్పుడే వెళ్లిపోతారా? మా నాన్న గూడా ఆగదిలో పడుకుని వుండేవాడు వెళ్ళిపోయినాడు యెక్కడికెళ్లాడని అడిగితే పోయినాడన్నారు ఇల్లంతా వెతికా చాలామందినడిగా. పెద్దపట్నం వెళ్లాము అక్కడా మంచం మీదేవుంచారు. ఆగదిలోనే యింకా చాలా మంచాలున్నాయి వాటి మీదా మానాన్నలాగే కప్పుకుని పడుకుని వున్నారు ఓరోజునె వెళ్ళితే ఒకాయన లేడు. అందర్నీ పలకరిస్తూవుండేవాడిని యేడీ అంటేపోయినాడన్నారు. పిన్నీ పోయిందేమోననిపించింది. రానేలేదు. చూస్తున్నా పిన్నీ నాన్నా వస్తారేమోనని చూస్తున్నా నాన్న నాకు దసరాకు గులాబిపూలూ తెలుపుపూలూ వున్న విల్లమ్ములూ టార్చిలైటూ బూట్లూ కొనిబెట్టాడు బళ్లోకి వెళ్దువుగాని అన్నాడు రాత్రిళ్లు దీపంవేసినాన్న నిద్రపోయినాడా మేలుకున్నాడా చూసేవాడిని ఈకారప్పూసతినాలని వున్నది ఇంకేమీ తినలేకపోతున్నా అన్నాడు ఆప్పా విశాలవేపుచూశాడు.

విశాల లేచివచ్చి, దుప్పటి తీసి కుచోబెట్టి వెనక అనుకుని కూచుని పొట్లం విప్పింది కొంచెం కొంచెం తిన్నాడు, చాలు అన్నాడు మంచినీళ్లు తాగించింది, మిగిలినవి బల్ల మీదుంచింది,

దుప్పట తా తేసి భద్రంగా రెండుచేతులా యెత్తింది. మెడచుట్టూ కుడిచేయి వేశాడు కాళ్లు వేలాడుతున్నాయి. ఆ గదిలో యిటూ అటూ తిరిగింది విశాల.

మా పి`్న లాగావున్నారు పిన్నీ అనిపిలవనా! మొయ్య లేవు పిన్నీ! పొట్టచాలా పెద్దద్దొంది యేమి తిననివ్వదు మంచం మీద వు౦చు పిన్నీ అన్నాడు అప్పా,

మెత్తని పక్కమీదు౦చి దుప్పటి పైకిలాగింది విశాల నిలబడేవున్నది,

ఇవాళే వెళ్ళిపోతారా డాక్టరామీరు? పట్నం వెళ్తారా? మాపిన్ని కనిపిస్తే అప్పా నిన్ను చూడాలను కు౦టున్నాడని చెప్పి, రమ్మన్నాడని చెప్పండి కాలేజీలో చేరిందన్నారు, మానాన్న లేడు, మాఅమ్మా సరిగామాట్లాడదు చూస్తూకూచుం టుంది నవ్వుతుంది అమ్మమ్మయేడుస్తువుంటుంది నేనే. యెడ వ్వోకు అని కన్నీళ్లు తుడిచేస్తా అని నవ్వుతున్నాడు అప్పా.

అప్పా! అన్నది విశాల.

పెద్దకళ్ళతో చూశాడు అది పిన్ని గొంతే. అన్నాడు. సంతోషం కనిబడింది.

అప్పా! పిన్నిబాగా గుర్తున్నదీ నీకూ? అనడిగింది,

ఆ ఆ. యెందుకు మరిచి పోతాను యెలామరిచిపోతానూ యెలా మరిచిపోతానూ?

గుర్తుపట్టగలవూ? ఆ. వచ్చిందా ొపక్కకి రమ్మను౦డి వాకిట్లో వున్నదా అని వాకిలివేపుచూశాడు తలుపు గడియ వేసి వున్నది,

గడియతీయు౦డి లోపలికొస్తుంది, అన్నాడు.

అప్పా! తిన్నగా నావంక చూడు అన్నది విశాల.

నీలి కళ్లజోడు తీసేసింది విగ్గుతీసింది ముస్లిమ్ బురఖా తీసేసింది వరికిటీ జాకట్టూ ఓణీ చేతులకు గ్లాస్ బాంగిల్స్ మీదకి వంగింది విశాల.

పిన్నీ! అని మెడచుట్టూ చేతులేశాడు బలంలేక చేతులు వదులైనై విశాల కుర్చీదగ్గరలాక్కొని దానిలోకూచుని, అప్పా జుట్టు వెనక్కి నెట్టింది పెద్దజుట్టు పుట్టువెంట్రుకలు తీయించలేదు

ఇట్లా అయినావేం పిన్నీ? ఇన్నాళ్లెక్కడున్నావు? నేను లేవలేను. మెడగూడా కదిలించలేకపోతున్నా పిన్నీ అన్నాడు.

నీకూ అర్థంగాదు అప్పా నేనున్న పెద్దనేరంలో యిరుక్కున్నాను సాక్షిని ప్రత్యక్షసాక్షిని అంతానాకు తెలుసని పట్టుకోవాలని చూస్తున్నారు నేరస్తుల గుర్తులు చెపుతానని చూస్తుంటే నన్ను దాచారు క్లాస్‌మేట్‌ని చంపారు హత్య అది రావటానికి వీలులేకపోయింది ఇంక వుండలేక పట్టుబడితే పట్టుబడతానని వచ్చేశా మంచితిండి లేదు అసలువేళ్ళకి తిండిలేదు. అర్ధాకలితో తిరుగుతున్నా అప్పా! అన్నది.

నువ్వు గూడాపోతావా? నాన్నలాగేయిహరావా?

పోను అప్పా! పట్టుబడితే పట్టుబడతా నామీదనిఘా వున్నది ఇక్కడేవుంటా అనితలమీద రాచింది విశాల,

చక్కగా హాయిగా న్వవీ!వాడు అప్పా.

ఇట్లాపిన్నీ! అని పిలిచాడు నువ్వెంత మంచి దానివీ అన్నాడు మెడచుట్టూ చేతులేయబోయాడు గానీ చేతులెత్తలేక పోయాడు.

## 4

అక్క వసుంధర విల్లమ్ములా బూట్లూ చూసింది. నవ్వింది టార్చ్ వేసింది తెల్లని దీపం వెరిగింది ఆర్పేసింది ఆరిపోయింది దీపం అన్నది.

పాయసం గిన్నె చెల్లెలు విశాలకిచ్చింది.

పోయి ఆపాయసం డబ్బమీద పోసి అప్పాతో చెప్పు గాజులబ్బి వచ్చాడు గాజులేయించు కోమన్నావు వేయించుకున్నాను అమ్మా! జడేసుకుని పూలు పెట్టుకోమన్నావు పెట్టుకున్నాను అమ్మ తిలకం పెట్టుకో రాత్రిళ్లు అన్నం తినవేం తిందాంరా అన్నావు అంటూనేనవ్వసాగింది కిందటేడుదీపావళికి తీగలు కాసినె కొన్నానన్నావు ఈయేడు చాలా కొన్నాను యెదురు చూస్తున్నాను, అని చెప్పు అని చూస్తూ కూచున్నది.

విశాల మౌనంగా గిన్నె అందుకున్నాది.

ఇడిమూడోరోజు పాయసం డబ్బమీద పోసి అన్నాది.

అప్పా రేవటి నించీరాను యెదురు చూడకు దైవమను కూలిస్తే నీపేరచిన్న పిల్లలకి ఒడిపెడ్తా.

[[•]]